**PRESS MONITOR**

Publication : Andhra Jyothi
Edition : Hyderabad
Date : September 22, 2016

***Headline:*** *New Water purifiers enters in to market*

# మార్కెట్లోకి కొత్త వాటర్ ప్యూరిఫయర్లు

- హెచ్ఎస్ఐఎల్ నుంచి మూన్‌బో బ్రాండ్




హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): శానిటరీవేర్ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన హెచ్ఎస్ఐఎల్ మూన్‌బో బ్రాండ్ కింద కొత్త వాటర్ ప్యూరిఫయర్లను మార్కెట్‌లో విడుదల చేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ప్యూరిఫయర్లతో పోల్చితే మరింత అత్యాధునికంగా, ఆకర్షణీయంగా వాటిని తీర్చిదిద్దామని హెచ్ఎస్ఐఎల్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ బిజినెస్ రాకేష్ కౌల్ చెప్పారు. మూన్‌బో బ్రాండ్ నుంచి నాలుగు రకాల వాటర్ ప్యూరిఫయర్లను తయారు చేశామని, వాటిలో రెండు ఈ నెలాఖరులోగా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయని, వాటిలోనే ప్రీమియం బ్రాండ్లు నవంబరుకల్లా సిద్ధం అవుతాయని ఆయన తెలిపారు. వాటర్ ప్యూరిఫయర్ల విభాగంలో వ్యవస్థీకృత మార్కెట్ పరిమాణం నాలుగు వేల కోట్ల రూపాయలు కాగా ఏటా 20 శాతం వృద్ధిని సాధిస్తున్నదని ఆయన చెప్పారు. భవిష్యత్తులో వినియోగ వస్తువుల విభాగంలో వృద్ధికి వాటర్ ప్యూరిఫయర్లే చోదకశక్తి అవుతాయని భావిస్తున్నామన్నారు. 200 నగరాల్లో వీటిని విక్రయించడంతో పాటు విక్రయానంతర సేవలు కూడా అందిస్తామని రాకేష్ చెప్పారు.

ఎజిల్ ప్యూరిఫయర్ ధర కనిష్ఠ స్థాయిలో 12,990 రూపాయలు కాగా యాకిలస్ ధర 16,990 రూపాయలు, ప్రీమియం ధర 18,990 రూపాయలని ఆయన చెప్పారు. అలాగే ఓషియానస్ ధర 23,990 రూపాయలు కాగా ప్రీమియం ధర 26,990 రూపాయలని ఆయన తెలిపారు.